17వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 21 ఆగస్టు 2024 పేజీలు 8

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే

# చర్యలు తప్పవు



**గుడివాడ 1 టౌన్**
**నూతన సీఐ కొండపల్లి శ్రీనివాస్**

**గుడివాడ, మేజర్ న్యూస్ :** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని గుడివాడ 1 టౌన్ నూతన సీఐ కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విజయవాడ సీఐడీలో సీఐగా పని చేసిన ఆయన, సాధారణ బదిలీలలో భాగంగా గుడివాడ 1 టౌన్ సీఐగా బాధ్యతలు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ కొండపల్లి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడారు. నాయకులు, ప్రజలు, అధికారులు అందరూ చట్టపరిధిలో సమానమేనని అన్నారు. చట్టాన్ని అతిక్రమించే వారు మిగతా 2లో



# చేనేతకు స్వర్ణయుగం





● చేనేత వస్త్రాల ఫ్యాషన్ షో...

- ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ఆదరించాలి
- వారానికి ఒక్కరోజైనా ఈ వస్త్రాలను ధరించాలి
- రాష్ట్ర చేనేత, జౌళిబీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 20, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో చేనేతకు స్వర్ణయుగమొచ్చిందని.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం నేతన్నల సంక్షేమానికి, చేనేత రంగ అభివృద్ధికి కృషిచేస్తోందని రాష్ట్ర చేనేత, జౌళిబీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా నగరంలోని మేరీస్ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో ప్రారంభమైన చేనేత వస్త్ర ప్రదర్శన (గాంధీ బునకర్ మేళా) ముగింపు వేడుకలు మంగళవారం జరిగాయి. వేడుకల్లో చిన్నారుల 2

నియోజకవర్గ

# అభివృద్ధే ధ్యేయం

గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



వివరాలు 2లో...

# నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందే...



- ఇళ్ల నిర్మాణాల్లో మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే చట్టపర చర్యలు తప్పవు
- ఆప్షన్-3 ఇళ్ల ఏజెన్సీలతో త్వరితగతిన పనుల పూర్తిపై పటిష్ట పర్యవేక్షణ అవసరం
- 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పరిధిలోని లక్ష్యాల పూర్తికి చర్యలు తీసుకోవాలి
- మిగిలిన ఇళ్ల నిర్మాణాల పూర్తికి సమన్వయంతో పనిచేయాలి
- గృహ నిర్మాణ సమీక్షలో మంత్రి కొలుసు పార్థసారథి

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 20, మేజర్ న్యూస్ :** పేదలకు ఇళ్ల నిర్మాణం అనేది రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యంగా ఉందని.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల నిర్వహించిన కలెక్టర్ల మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే

# చర్యలు తప్పవు



ఎవరైనా కూడా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. బాధితులు ఎవరైనా కూడా భయపడకుండా, సందేహపడకుండా స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదులు చేయవచ్చుని, ఫిర్యాదులపై తక్షణం స్పందించేలా స్టేషన్ సిబ్బందితో పాటు తాను కూడా ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానన్నారు. స్టేషన్ సిబ్బంది అందరి పట్ల ఒకేలా వ్యవహరించేలా ఆయన బాధ్యత తీసుకుంటున్నన్నారు. స్టేషన్ పరిధిలోని ముఖ్య ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేస్తున్నామని, మునపటికంటే ఇప్పుడు నిఘా ఏర్పాట్లను మరింత పెంచుతున్నామన్నారు. వాహనదారులు, విరివిగా ప్రయాణాలు చేసే ప్రజలంతా ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. ఎక్కడ ట్రాఫిక్‌కు ఇబ్బందికర పరిస్థితులను ఎవరు ఏర్పరచిన చర్యలు తప్పవన్నారు.

## దాడి చేసిన కేసులో నిందితునికి జైలు శిక్ష

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** 2023 నవంబర్ 24న సాయంత్రం సమయంలో దుర్గగుడి చైర్మెన్ అయిన కర్నాటి రాంబాబు తన తండ్రి చనిపోయిన సందర్భంగా అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిదిలోని స్మశానంలో తన తండ్రి సమాధి వద్ద ప్రతిరోజు లాగా దీపం పెట్టి బయటకు వచ్చి కాళ్ళు కడుక్కొని వస్తున్న సమయంలో స్మశానంలో పనిచేసే ఇద్దరు వ్యక్తులు డబ్బులు అడుగగా చెరొక 100 ఇచ్చినట్లు, మరొక వ్యక్తి అడుగగా ఇంకా డబ్బులు కావాలని అడుగగా చిల్లర లేదని చెప్పి వెళుతున్న సమయంలో సదరు వ్యక్తి స్మశానం లోపల బయటకు వస్తూ గాజు సీసా బాటిల్ పగలగొట్టి గాజు ముక్కతో పొట్ట ఎడమ బాగంలో పొడిచినట్లు ఇచ్చిన రిపోర్ట్ పై అజిత్ సింగ్ నగర్ పోలీస్ వారు కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో బాగంగా సదరు సంఘటనపై దర్యాప్తు చేసి ది.29.11.2023 తేదిన నిందితుడైన విజయవాడ సింగ్ నగర్ కు చెందిన గుంజా కృష్ణ (41), ను అప్పటి అజిత్ సింగ్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ దుర్గాదేవి అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపెట్టడం జరిగింది. తదుపరి దర్యాప్తును పూర్తి చేసి చార్జ్ షీట్ వేయడం జరిగింది. విచారణ అనంతరం పైన తెలిపిన కేసులో నిందితుడైన విజయవాడ సింగ్ నగర్ కు చెందిన గుంజా కృష్ణ (41), అను అతనిపై నేరం ఋజువైనందున ది.20.08.2024 వ తేదీన 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ నాగేశ్వర రావు నిందితునికి తొమ్మిది నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. జేమ్స్, సి.యమ్.ఎస్. ఇన్స్పెక్టర్ సత్య శ్రీనివాస్, అజిత్ సింగ్ నగర్ ఇన్స్పెక్టర్, సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 09 మంది సాక్షులను విచారించారు.

## జిల్లా పోలీసు అధికారులతో సీపీ నేర సమీక్షా



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** మంగళవారం ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో కమిషనరేట్ పరిధిలోని డిప్యూటి పోలీస్ కమీషనర్లు, అన్ని డివిజన్ల అసిస్టెంట్ పోలీస్ కమీషనర్లు, ఇనస్పెక్టర్లు, ఎస్.హెచ్.ఓ.లతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు నేర సమీక్షా సమావేశం నిర్వహించి మహిళలు, చిన్న పిల్లలపై నేరాలకు పాలపడే వారి పైన కఠిన చర్యలు, నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు, సైబర్ నేరాలు, గంజాయి, మద్యం అక్రమ రవాణా అరికట్టడం, దొంగతనం, కొట్లాట కేసులు, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విధానం, చెడు నడత కలిగిన వారిపై నగర బహిష్కరణలు, అలవాటు పడిన నేరస్తులపై పి.డి.యాక్ట్ లు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ మొదలగు అంశాలపై, సి.సి.టి.ఎన్.ఎస్.,పై కులంకుషంగా చర్చించి అధికారులకు తగు సూచనలు, సలహాలను అందించినారు. అనంతరం రేపు అక్టోబర్ నెలలో జరుగబోవు దసరా మహోత్సవాలలో ధర్శానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు గురించి చర్చించారు. ఈ సమావేశంలో డి.సి.పి.లు గౌతమీ షాలి, కె.ఎం.మహేశ్వర రాజు, టి.హరికృష్ణ, కె.చక్రవర్తి, అడిషినల్ డి.సి.పి.లు టి.కనకరాజు, కృష్ణమూర్తి నాయుడు, డి.ప్రసాద రావు, ఏ.సి.పి.లు, ఇనస్పెక్టర్లు, ఎస్.ఈ.బి. అధికారులు పాల్గొన్నారు.



# చేనేతకు స్వర్ణయుగం






(మొదటిపేజీ తరువాయి)

సంప్రదాయ నృత్య ప్రద ర్శనలు, చేనేత వస్త్రాల ఫ్యాషన్ షో (సెలబ్రేట్ కలర్స్ ఆఫ్ హ్యాండలూమ్) ఆకట్టుకున్నాయి. పొందూరు, మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, చీరా ల తదితర చేనేత వస్త్రాలు వీక్షకులను అలరించాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత వస్త్ర ప్రదర్శన అద్భుతంగా జరిగిందన్నారు. నేత న్నల కళ్లల్లో ఆనందం చూస్తే చాలా సంతోషంగా ఉందన్నారు. 14 రోజుల పాటు వస్త్ర ప్రదర్శన జరిగిందని.. మొత్తం మీద దాదాపు రెండు కోట్ల రూపాయల మేర టర్నో వరు జరిగిందని.. ఇందుకు కారణమైన ప్రజలకు ధన్యవా దాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. పోగును వస్త్రంగా తయారుచేసి మనిషి మానాన్ని కాపాడుతున్న చేనేత కార్మికులకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాల్సిన అవసరముం దన్నారు. ఈ వస్త్ర ప్రదర్శన వల్ల ప్రజల్లో చేనేతపై మంచి అవగాహన వచ్చిందని.. ప్రతి ఒక్కరూ వారంలో ఒకసారైనా చేనేత వస్త్రాలను ధరించాలని సూచించారు. చేనేత వస్త్రాలను ధరించడం వల్ల ఆరోగ్యానికి మంచిది.. నేతన్నలకు మంచిదని పేర్కొన్నారు.

ఇలాంటి వస్త్ర ప్రదర్శనలు మరిన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రం చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత, కమిషనర్ జి.రేఖారాణి, ఆప్కో ఎండీ ఆర్.పవనమూర్తి, చేనేత, జౌళి శాఖఅధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, ఆగస్టు 20, మేజర్ న్యూస్ :** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని.. తనను శాసన సభ్యునిగా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిన గన్నవరం ప్రజానీకానికి గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గన్నవరం పట్టణ శివారులో చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారికి సమీపంలో ఏర్పాటు చేసిన నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సోమవారం రాత్రి 10:30గంటలకు ఎమ్మెల్యే వెంకట్రావు ప్రారంభించారు. ఈసందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ.. ఎన్నికలకు మందు ఇచ్చిన ప్రతిహామీని నెరవేరుస్తానన్నారు. ఇప్పటికే మల్లవల్లి, వీరపనేనిగూడెం పారిశ్రామికవాడల అభివృద్ధికి పలు దఫాలుగా పారిశ్రామిక వేత్తలతో చర్చలు జరిపినట్లు చెప్పారు. 20 వేల నియోజకవర్గ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. విమానాశ్రయంతో పాటు పారిశ్రామికవాడల నిర్వాసితుల సమస్యల పరిష్కారంపై ఉన్నతాధికారులతో చర్చించానని వీలైనంత త్వరలో సమస్యలన్నింటికి శాశ్వత పరిష్కారం దొరుకు తుందన్నారు. ని యోజకవర్గ పరిధిలోని చిట్టచివరి భూములకు సైతం సాగు నీటిని అందించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొంది స్తున్నట్లు చెప్పిన యార్లగడ్డ.. ఇప్పటికే సుమారు రూ.కోటి సొంత నిధులతో విద్యుత్తు మోటార్లను ఉచితంగా రైతులకు అందజేసినట్లు వివరించారు. గెలిచిన నాలుగు నెలల్లోనే ఇచ్చిన హామీల్లో దాదాపు యాభైశాతం పూర్తిచేశామని.. రానున్న రోజుల్లో ప్రజా సంక్షేమంతో పాటు ప్రాంత అభివృద్ధికి మంత్రి నారాలోకేశ్ నేతృత్వంలో మరిన్ని విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందే...

(మొదటిపేజీ తరువాయి)

సదస్సులో ఇదే విషయాన్ని స్పష్టం చేశారని, ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందేని రాష్ట్ర గృహ నిర్మాణం సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. మంగళవారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో మంత్రి కొలుసు పార్థసారథి నేతృత్వంలో గృహ నిర్మాణంపై జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఏపీఎస్‌హెచ్‌సీఎల్ ఎండీ పి.రాజాబాబు, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనాబీ మైలవరం, తిరువూరు శాసనసభ్యులు వసంతకృష్ణ ప్రసాద్, కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్ తదితరులు హాజరుకాగా.. జిల్లాలో మంజూరైన ఇళ్లు, పూర్తయిన ఇళ్లు, వివిధ దశల్లో ఉన్న ఇళ్లు తదితరాలను కలెక్టర్ సృజన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎన్‌టీఆర్ జిల్లాలో పీఎంఏవై అర్బన్ (బీఎల్‌సీ) కింద 1,08,836 ఇళ్లు మంజూరు కాగా.. ఇప్పటికే 18,820 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. అదే విధంగా 40,536 ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉందన్నారు. పీఎంఏవై-గ్రామీణ్ కింద 6,567 ఇళ్లు మంజూరు కాగా.. 2,127 ఇళ్లు పూర్తయ్యాయని వివరించారు. నరేగా కాంపొనెంట్, మెటీరియల్ స్టాక్, లేఅవుట్లలో మౌలిక వసతులు, ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణాలు, నియోజకవర్గాల వారీగా ఇళ్ల నిర్మాణాల్లో ప్రగతి తదితరాలను కలెక్టర్ వివరించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన లక్ష్యాలు, వాటిని చేరుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పార్థసారథి దిశానిర్దేశం చేశారు.

**లబ్ధిదారులను ప్రోత్సహించాలి:** వివిధ లేఅవుట్లలో విద్యుత్, నీరు, అంతర్గత రహదారులు తదితర వసతులు ఉన్నందున త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు అధికారులు చొరవ చూపాలని, ఇందులో భాగంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. గృహ నిర్మాణం, డీఆర్‌డీఏ, మెప్మా, మునిసిపల్, డ్వామా, లీడ్ బ్యాంక్, మండల, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు తదితరులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్ కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలో పీఎంఏవై అర్బన్ (బీఎల్‌సీ), గ్రామీణ్ పరిధిలో దాదాపు 9 వేల ఇళ్ల నిర్మాణాలు లింటెల్ లెవెల్, రూఫ్ లెవెల్, రూఫ్ క్యాస్ట్ లెవెల్‌లో ఉన్నాయని.. 100 రోజుల ప్రణాళికలో భాగంగా వీటిని యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. అదే విధంగా మిగిలిన ఇళ్ల నిర్మాణాల పూర్తికి చొరవచూపాలన్నారు. ఎక్కడైనా ఫిల్లింగ్‌కు సమస్యలు ఉంటే ఫ్లైయాష్‌ను కూడా ఉపయోగించు కోవడంపై దృష్టిసారించాలన్నారు. నిర్దేశ డిజైన్ ప్రకారం ఇళ్ల నిర్మాణాలు జరిగేలా చూడాలని.. క్షేత్రస్థాయి అధికారులు నిరంతర పర్యవేక్షణ అవసరమని స్పష్టం చేశారు. అవసరం మేరకు అర్బన్ లేఅవుట్ల మౌలిక వసతులకు సంబంధించి అమృత్ ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు.

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో పాటు మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్, తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు తమ తమ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన అంశాలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఇళ్ల నిర్మాణాలపై నిరంతర పర్యవేక్షణ, ఏజెన్సీల పనితీరు, లేఅవుట్లలో మౌలిక వసతుల కల్పన తదితరాలపై ఎంపీ మాట్లాడగా.. చెల్లింపుల్లో 2019కి ముందు జరిగిన ఇళ్ల నిర్మాణాలకు ప్రాధాన్యం, భూ సేకరణ, గృహ నిర్మాణ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది కొరత, సొంత స్థలంలో ఇళ్ల నిర్మాణాలు, గృహ నిర్మాణ సామగ్రి, ఆప్షన్-3 ఇళ్లు తదితరాలపై శాసనసభ్యులు సమావేశంలో చర్చించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు తీసుకొచ్చిన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి పార్థసారథి తెలిపారు.

ఈ సమావేశంలో హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ జీవీ ప్రసాద్, ఎన్‌టీఆర్ జిల్లా హౌసింగ్ పీడీ రజనీకుమారి, ఆర్‌డీవోలు బీహెచ్ భవానీ శంకర్, ఎ.రవీంద్రరావు, కె.మాధవిబీ కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డ్వామా పీడీ జె.సునీత, నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కేవీ సత్యవతి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఇంజనీర్లు, మండల, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# కండ్లకలక పట్ల అవగాహనతో ముందస్తు జాగ్రత్తలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** కండ్లకలక అప్పట్ల అవగాహన పెంచుకొని ముందస్తు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని ఎల్వీపీఈఐ నేత్ర వైద్యులు డాక్టర్ అనాహిత కాటే సూచించారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలోని ఎల్వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్ లో జరిగిన వైద్య సదస్సు లో నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ అనాహిత కాటే వివరాలు తెలిపారు. కండ్లకలక సంభవించుటకు వైరస్‌లు, బ్యాక్టీరియా అలర్జీలు అనేవి ప్రధాన కారణం అని, కండ్లకలకను సాధారణంగా "పింక్ ఐ " (గులాబీ కన్ను) అని పిలుస్తారన్నారు. కండ్లకలక వాపు లేదా ఇన్ఫెక్షన్, కనురెప్పను లైన్ చేస్తుంది కనుగుడ్డు యొక్క తెల్లని భాగాన్ని కప్పివేస్తుందని, కండ్లకలక అనేది ఒక అంటువ్యాధి అని చెప్పారు. ఈ వ్యాధి లక్షణాలను అనుసరించి చికిత్సా విధానం ఉంటుందన్నారు. కండ్లకలక వ్యాధిని నివారించుటకు త్వరితంగా కోలుకోనుటకు ఈ చికిత్స తోడ్పడుతుందన్నారు. కన్ను ఎర్రబడటం, దురద లేక మంటగా ఉండటం, కన్ను ఉబ్బటం (వాయటం), కంటి నుంచి నీరు కారటం, ఒకోసారి చూపు సరిగా కనపడక పోవటం కండ్లకలక వ్యాధి సాధారణ లక్షణాలు అన్నారు. రక్తనాళాలు వాయటం వలన కండ్లకలక సమయంలో కన్ను గులాబీ లేదా ఎరుపు రంగులో కనిపిస్తుందనీ, అలాగే నిద్రపోయి లేచిన తర్వాత కనురెప్పలు ఉబ్బటం, కనురెప్ప వెంట్రుకలపై క్రస్ట్ లు రూపొందటం కూడ జరుగుతుందనీ చూపు కూడ అస్పష్టంగా ఉంటుందన్నారు. అలెర్జీ వలన సంభవించు కండ్లకలకలో కంటి దురద లేదా మంట పుట్టటం కనిపిస్తుందన్నారు. కండ్లకలక వ్యాధి లక్షణాలను బట్టి మూడు రకాలుగా వైరల్, బ్యాక్టీరియా అలెర్జీ అని విభజించారన్నారు. లక్షణాలను బట్టి చికిత్స ఉంటుందనీ, వైరల్ కండ్లకలక సాధారణ జలుబు సంబంధమైనదనీ, ఇది ఒక తీవ్రమైన అంటువ్యాధి అన్నారు. కళ్ళ నుంచి నీళ్ళు కారటం కళ్ళ దురద దీని లక్షణాలు అన్నారు. బ్యాక్టీరియా కండ్లకలక ఇది మందంగా, పసుపు-ఆకుపచ్చను ఉత్పత్తి చేస్తుందని, ఈ వ్యాధి కలవారిని నేరుగా కలిసే ఇతరులకు త్వరితంగా వ్యాపిస్తుందన్నారు. అలెర్జీ కండ్లకలక కన్ను తీవ్రంగా దురద పెట్టటం, ఎరుపుగా మారటం నీరు కారటం లక్షణాలు కలిగి ఉంటుందనీ, అయితే ఇది అంటువ్యాధి కాదన్నారు. కండ్లకలక వ్యాప్తిని నివారించుటకు పరిశుభ్రత చాల అవసరం అని, పై లక్షణాలు కనిపిస్తే నేత్ర వైద్య నిపుణుని సంప్రదించాలని సూచించారు.

# 'ఇన్ఫినిటి వ్యూ గ్లాస్ రూఫ్' చూపించిన ఎంజి విండ్సర్




**విజయవాడ, ఆగస్టు 20, మేజర్ న్యూస్ :** జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా తమ సరికొత్త వీడియోలో, ఎంతో అంచనాలు వేయబడిన ఎంజి విండ్సర్, భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ క్రాస్ ఓవర్ యుటిలిటీ వెహికిల్ సిఐఎన్) ఇన్ఫినిటి గ్లాస్ రూఫ్' ను చూపించింది, కారులోని విలాసవంతమైన క్యాబిన్ తో బయటి వాతావరణాన్ని నిరంతరంగా మిశ్రమం చేసి గొప్ప విలక్షణమైన డిజైన్ ఈ ఆవిష్కరణకు ఉంది, ప్రయాణికులకు మనోహరమైన డ్రైవింగ్ మాత్రమే కాకుండా విలక్షణమైన ఫీవర్ విలాసాన్ని చేర్చడమే. కాకుండా స్థలం బావాన్ని కూడా మెరుగుపరుస్తుంది. సిఎల్ఎన్ శ్రేణిలో మొదటి ఏరో-టెకిజ్ సీట్లు ఇటీవల వెల్లడించిన తరువాత ఈ టీజర్ విడుదలైంది. ఇది ఇప్పటికి సౌకర్యం, విభాసం కోసం కొత్త ప్రమాణం నెలకొల్పింది. ఈ ఫీచర్స్ ఆచరణీయత, పనితీరుపై రాజీ లేని ప్రేమియు డ్రైవింగ్ అనుభవాన్ని కోరుకునే భారతదేశపు వినియోగదారుల కోసం ఎంజి విండ్సర్ ప్రముఖ ఎంపికలలో ఒకటిగా చేసింది. ఇంటిలిజెంట్ సిఐఎన్ దిగ్గజపు నిర్మాణపరమైన కళాత్మకత రాచరికపు వారసత్వం, ఎంజి విండ్సర్ సూక్ష్మమైన కళాపని తరం శ్రేష్టతకు నిబద్ధతను ప్రదర్శిస్తుంది. భారతదేశపు రహదారి నెట్ వర్క్ మౌలికసదుపాయం అభివృద్ధి చెందుతుండటు వలన సిఐవిల అవసరం క్రమంగా సంబంధితంగా మారింది. సిఐఎన్ లు పరిపూర్ణమైన ఏరోడైనమిక్ డిజైన్, విశాలమైన ఇంటీరియర్స్ యొక్క ఇచ్చినమైన మిశ్రమాన్ని అందిస్తాయి. ఇవి చిన్న పట్టణాలలో సందడిగా ఉండే పట్టణ రోడ్, ఇరుకైన చిన్న గ్రామాల్లో ప్రయాణం చేయడానికి అనువైనవిగా చేస్తాయి. వాటి విలక్షణత, అనుమారీలత కారణంగా, రోజూ ప్రయాణించడానికి లేదా వారాంతాల్లో విహారాలకు కుటుంబాలు కావలసినంత సౌకర్యంతో ప్రయాణించడాన్ని యువిలు నిర్ధారిస్తాయి.

# సముద్రంలో నలుగురిని కాపాడిన పాండును సన్మానించిన జనసేన నేతలు



కోడూరు మేజర్ న్యూస్ : హంసలదీవి సముద్రంలో గత ఆదివారం సముద్రంలో అలల ఉధృతికి గల్లంతవుతున్న నలుగురిని ప్రాణాలు తెగించి కాపాడిన విశ్వనాథపల్లి వాసి, జనసేన క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న జన సైనికుడు కొప్పనాతి పాండురంగారావుని కోడూరు మండల జనసేన పార్టీ నేతలు ఘనంగా సత్కరించి అభినందించారు. పాండును కోడూరు జనసేన పార్టీ కార్యాలయానికి ఆహ్వానించి మండల పార్టీ ఆధ్వర్యంలో శాలువా కప్పి పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంగయ్య మాట్లాడుతూ పాండు ప్రాణాలను తెగించి నాలుగు వ్యక్తులు కాపాడడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టలంక సర్పంచ్ కనకాల వెంకటేశ్వర రావు, జిల్లా కార్యదర్శి కొండవీటిసునీత మండల పార్టీ ఉపాధ్యక్షులు తోట సోమశేఖర రావు, కోడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, కొల్లి వెంకటేశ్వరరావు, కాగిత రామారావు, అప్పి కట్ల అంకబాబు, జరుగు లక్ష్మణ కొప్పనాతి అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

**పెన్షన్లు అందించడంలో సచివాలయాల సిబ్బంది సేవలు మరువలేనివి**

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్**



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాలంటీర్లు లేకపోయినా కూడా సచివాలయ ఉద్యోగులు పెన్షనర్లకు ఎంతో బాధ్యతగా పెన్షన్లు అందించారని పలువురు సచివాలయ ఉద్యోగులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ గత వైసిపి పాలకులు వాలంటీర్లను తీసివేస్తే పెన్షన్లు సకాలంలో అందించలేరని పెన్షనర్లను ప్రలోభ పెట్టి ఓట్లు దండుకోవాలని చూశారని, కానీ గత వైసిపి పాలకుల ఆశలు అడియాశలు అయ్యాయి అన్నారు. వాలంటీర్లు లేకపోయినా సచివాలయ సిబ్బంది తెల్లవారుజామున నాలుగు గంటల నుండి పెన్షన్లు పంపిణీ చేస్తూ మచిలీపట్నంలో 8, 42, 49 సచివాలయాల ఉద్యోగులు పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ముందంజలో ఉండి తెల్లవారుజామున 6 గంటలకు పెన్షన్లు పంపిణీ పూర్తిచేసిన సచివాలయ ఉద్యోగులకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ ఎదుట మంత్రి కొల్లు రవీంద్ర ప్రశంసా పత్రాలు అందజేసిన సచివాలయ ఉద్యోగులను గొర్రెపాటి గోపీచంద్ సత్కరించి, అభినందించారు. అలాగే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీలో మచిలీపట్నం నగరపాలక సంస్థ ముందంజలో ఉండాలని పలువురు సచివాలయ ఉద్యోగులకు గోపీచంద్ సూచించారు. ఉద్యోగులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఉద్యోగులు వారి విధి నిర్వహణలో ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా ముందుంటే తెలుగుదేశం పార్టీ ఆటువంటివారిని అందర్నీ ప్రోత్సహిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో 8, 42, 49ల సచివా లయాల అడ్మిన్లు, ఎంవి దుర్గాభవాని, నాగ కుమారి, ఎన్ వి ఎస్ మూర్తి, లతోపాటుగా సచివాలయ సిబ్బంది, కూనపు రెడ్డి రామశేషా రావు, పుట్టిరత్నం తదితరులతో పాటుగా తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సోనీ నుంచి బ్రావియా9 4కె టెలివిజన్ సిరీస్



**విజయవాడ మేజర్ న్యూస్ :** తమ అత్యాధునిక ఎక్స్ఆర్ బ్యాక్ లైట్ మాస్టర్ డ్రైవ్‌తో లోడ్ చేయబడిన తాజా ఫ్లాగ్‌షిప్ మినీ ఎల్ఈడి టెలివిజన్ సిరీస్ బ్రావియా9ను ఆవిష్కరించినట్లు సోనీ ఇండియా వెల్లడించింది. అధునాతన ఏఐ ప్రాసెసర్ ఎక్స్ఆర్ శక్తివంతమైన, ఈ అత్యాధునిక టెలివిజన్ సిరీస్ అసమానమైన లీనమయ్యే అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. కొత్త బ్రావియా9 సిరీస్ 189 సెం.మీ. (75), 215 సెం.మీ. (85) స్క్రీన్ పరిమాణంలో అందుబాటులో ఉంటుంది. బ్రావియా9 సిరీస్‌లోని అధునాతన ఏఐ ప్రాసెసర్ ఎక్స్ఆర్ దృష్టి, ధ్వని యొక్క మానవ అవగాహనను అర్థం చేసుకోవడం ద్వారా వీక్షణను విప్లవాత్మకంగా మారుస్తుంది.

## విజయవాడలో మినీ జాబ్ మేళా..!

**విజయవాడ(ఎన్టీఆర్ జిల్లా), మేజర్ న్యూస్ :** ఈ నెల 22వ తేదీన అనగా గురువారం జిల్లా ఉపాధి కార్యాలయంలో మినీ జాబ్ మేళా ప్రభుత్వ ఐటిఐ కాలేజీ ఆవరణలో జిల్లా ఉపాధి కల్పన శాఖ, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ జాబ్ మేళాను ఉమ్మడి కృష్ణ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ మిని జాబ్ మేళాలో జీనియస్, ఎస్ఐఎస్ లిమిటెడ్, డిమార్ట్, ఫ్లిప్ కార్ట్, విజేత, హాయ్ బ్లూ మొడ్యూలేటర్ తదితర కంపెనీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. కావున జిల్లాలోని పదవ తరగతి ఐటిఐ డిప్లమా, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 సం.ల నుండి 30 సం.ల లోపు నిరుద్యోగుల పూర్తి బయోడేటా ధ్రువపత్రాలు జిరాక్స్ కాపీలు ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 12 వేల నుండి 20వేల వరకు వేతనం లభిస్తుందని తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు www.ncs.gov.in వెబ్ సైట్లో వివరాలు నమోదుచేసుకోగలరని తెలిపారు. ఇతర వివరాలకు 8142416211 (వాట్సప్ కాల్ మాత్రమే) నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు ధరఖాస్తు చేసుకోండి

**జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.ఆర్యాపతి**

**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపక (గెస్ట్ లెక్చరర్) పోస్టును తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి. ఆర్యాపతి ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను వొకేషనల్ విభాగంలో విద్యార్థులకు మెకానికల్ అండ్ ఆటోమొబైల్ టెక్నిషన్ కోర్సులలో బోధనను అందించేందుకు అర్హతగల అభ్యర్థుల నుండి ధరఖాస్తులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ధరఖాస్తు చేయు అభ్యర్థులు మెకానికల్ లేదా ఆటోమొబైల్ ఇంజినీరింగ్‌లో కనీసం 50 శాతం మార్కులతో ఉతీర్ణులై ఉండాలని తెలిపారు. అభ్యర్థులు వారి విద్యార్హత సర్టిఫికెట్ల నకలను గెజిటెడ్ అధికారితో ధృవీకరించుకుని ఆధార్,పాన్, బ్యాంక్ అకౌంట్ నకలతో పాటు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలను జత చేసి ఈనెల 22వ తేదీన విజయవాడ పాయకాపురంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ప్రాంగణంలోని జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాధికారి వారి కార్యాలయంలో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. పూర్వ అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్యాపతి ఆ ప్రకటనలో తెలిపారు.

## 21న భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈ నెల 21వ తేది తలపెట్టనున్న భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని కృష్ణా జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోవా గోవర్ధన్ పిలుపునిచ్చారు. మంగళవారం అవనిగడ్డ ప్రస్‌క్లబ్‌లో విలేకరులతో దోవా మాట్లాడుతూ పలు దళిత ప్రజా సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 21 వ తేది బుధవారం తలపెట్టనున్న భారత్ బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. ఆగష్టు నెల 1 వ తేదీన సుప్రీం కోర్టు భారత రాజ్యాంగ వ్యతిరేకంగా ఇచ్చిన ఎస్.సి వర్గీకరణను నిరసిస్తూ జాతీయ రాజకీయ పార్టీలు, పలు జాతీయ దళిత సంఘాలు పిలుపునివ్వడం జరిగిందని, ఆ పిలుపునందుకుని ఆంధ్రా, తెలం గాణా రాష్ట్రాల్లోని మాల మహానాడు దళిత ప్రజా సంఘాలు స్వచ్ఛందంగా ఈ బంద్‌ని విజయవంతం చేయాలన్నారు. కావున అవనిగడ్డ నియోజకవర్గంలోని వర్తక వ్యాపారులు, విద్యా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ఆర్.టి.సి, ఆటో వర్కర్స్ యూనియన్లు, పలువురు భారత్ బంద్‌కు స్వచ్ఛందంగా సహకరించి విజయవంతం అయ్యేలా కృషి చేయాలన్నారు.

# 2029 నాటికి నిరుపేదలందరికీ ఇల్లు కట్టించి ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం







**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ వచ్చే 2029 సంవత్సరం నాటికి ఇల్లు కట్టించి ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కంకిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోని కంకిపాడు మండల హౌసింగ్ గోదామును మంత్రి తనిఖీ చేశారు. గోదాములో ఉన్న గృహ నిర్మాణ సామాగ్రి నిల్వ రిజిస్టర్లు, పంపిణీ రసీదులు, తదితర రికార్డులు పరిశీలించారు. గోదాముకు ఎన్ని సిమెంట్ బస్తాలు వస్తున్నాయి, ఎన్ని టన్నుల స్టీల్ వస్తుంది, తలుపులు తదితర సామాగ్రి ఎంత మేరకు వస్తోంది ఎంతమందికి ఆ సామాగ్రిని పంపిణీ చేశారు. తదితర వివరాలను మంత్రి హౌసింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కంకిపాడు గోదాముకు 1,16,881 బస్తాల సిమెంటు రాగా 1,16,182 బస్తాలు లబ్ధిదారులకు పంపిణీ చేశామని ఇంకా 699 బస్తాలు నిల్వ ఉన్నాయని అధికారులు మంత్రికి తెలిపారు. అలాగే 8,13,290 కిలోల స్టీలు అందగా 6,83,692 కిలోల స్రీలు పంపిణీ చేయగా 1,29,598 కిలోల స్టీలు నిల్వ ఉందన్నారు. అలాగే త, విద్యుత్తు, రంగులు తదితర సామాగ్రి 300 రాగా అందులో 249 పంపిణీ చేశామని ఇంకా 51 సామాగ్రి నిల్వ ఉన్నాయని హౌసింగ్ అధికారులు మంత్రికి వివరించారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి లబ్ధిదారులకు 90 బస్తాల సిమెంటు, 485 కిలోల స్టీలు దశలవారీగా అందజేయడం జరుగుతుందనని, లబ్ధిదారులకు ప్రభుత్వ మంజూరు చేస్తున్న 1.80 లక్షల రూపాయలలో పట్టుకోవడం జరుగుతుందని హౌసింగ్ అధికారులు మంత్రికి వివరించారు. గోదాముకు అందిన గృహ నిర్మాణ సామాగ్రి సజావుగా నమోదు చేసి అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని, నిల్వ వివరాలు ఏమాత్రం తేడా లేకుండా రికార్డులు పక్కాగా నిర్వహించాలని మంత్రి అధికారులకు సూచించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో గృహ నిర్మాణం కోసం నిర్ణీత కాలవ్యవధి ప్రకారం లక్ష్యాలను నిర్దేశించామన్నారు. ఆ ప్రకారం ఈ సంవత్సరం 1.25 లక్షల గృహాల నిర్మాణం పూర్తి చేయాలని, వచ్చే ఆగస్టు మాసాంతంలోగా 7 లక్షల గృహాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇదివరకే మంజులైన ఇల్లులను పూర్తి చేసేందుకు అన్ని విధాల కృషి చేస్తామన్నారు. లబ్ధిదారులు కూడా వారికి మంజూరైన ఇల్లులను వచ్చే మార్చి మాసాంతంలోగా పూర్తి చేసుకోవాలని లేకపోతే వారికి తదుపరి ఎటువంటి ఆర్థిక సహాయం అందించే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే జిల్లాల వారీగా గోదాములను తనిఖీ చేసి అధికారులతో సమావేశాలు నిర్వహించి గృహ నిర్మాణ పురోగతిని సమీక్షించడం జరుగుతుందన్నారు. కంకిపాడు గోదామును రాష్ట్ర ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్ తో కలిసి తనిఖీ చేసి గృహ నిర్మాణ సామాగ్రిని పరిశీలించడం జరిగిందన్నారు. పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ కొన్ని సూచనలు చేశారని వాటిని పరిగణలోనికి తీసుకుంటామన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో విఎంసీ ఇల్లు నాణ్యతగా లేవని తమ దృష్టికి వచ్చిందని రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ఇళ్ళ నాణ్యతను తనిఖీ చేస్తామని ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సంస్థకు బాధ్యతలు అప్పగిస్తున్నానున్నారు. గృహ నిర్మాణం మేనేజింగ్ డైరెక్టర్‌చే ప్రత్యేక మైన విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం టిడ్కో ఇళ్లను నూటికి నూరు శాతం పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తామన్నారు. ఈ తనిఖీలో మంత్రి వెంట రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి మెయిదిన్ దివాన్, మేనేజింగ్ డైరెక్టర్ పి రాజాబాబు, ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, హౌసింగ్ సీఈ జి.వి.ప్రసాద్, ఎస్ ఈ లు జయ రామాచారి, నాగభూషణం కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల హౌసింగ్ పీడీలు జీవీ సూర్యనారాయణ, రజిని, ఉయ్యూరు ఆర్డిఓ డి. రాజు, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, గృహ నిర్మాణ సంస్థ ఈఈ ఎస్ వెంకటరావు, డి ఈ శివప్రసాదరావు, ఏఈ అబ్దుల్ జిలాని తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికతతో ఇళ్ల నిర్మాణాల నాణ్యతా ప్రమాణాల తనిఖీ



## ముఖ్యమంత్రి ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ విచారణ

## నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపర చర్యలు

## రాష్ట్ర గృహ నిర్మాణం, ఐ అండ్ పీఆర్ మంత్రి కొలుసు పార్థసారథి

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 20, మేజర్ న్యూస్ :** ఆధునిక సాంకేతికతతో ఇళ్ల నిర్మాణాల నాణ్యతా ప్రమాణాల తనిఖీ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని.. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ విచారణ జరుగుతోందని రాష్ట్ర గృహ నిర్మాణం, ఐ అండ్ పీఆర్ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో ఎన్‌టీఆర్ జిల్లా గృహ నిర్మాణ సమీక్షా సమావేశం అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడారు. ఆప్షన్-3 కింద ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన కొన్ని ఏజెన్సీలు బేస్‌మెంట్ వరకు పనిచేసి పేమెంట్స్ తీసుకున్నాయని.. ఆ తర్వాత పని ఎగ్గొట్టినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అదే విధంగా మరికొన్ని ఏజెన్సీలు నాణ్యత లేకుండా నిర్మాణాలు చేసినట్లు తెలిసిందన్నారు. ఫిర్యాదులపై త్వరలోనే విచారణ నివేదిక రానుందని.. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపర చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. మెటీరియల్ దుర్వినియోగం చేసినా, పరిమితికి మించి మెటీరియల్ తీసుకున్నా, ఉద్దేశపూర్వకంగా లబ్ధిదారులకు నష్టం చేకూర్చినట్లు తేలితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో 100 రోజుల కార్యాచరణ కింద లక్షా 25 వేల ఇళ్ల నిర్మాణాల పూర్తికి, అదే విధంగా 7 లక్షల ఇళ్లను రాబోయే ఏడాది కాలంలో పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పీఎంఏవై-1.0.. వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తవుతున్న నేపథ్యంలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులను ప్రోత్సహించి ఆలోగా నిర్మాణాల పూర్తికి అనువైన వాతావరణాన్ని ఏర్పరుస్తున్నట్లు తెలిపారు. ఎందుకంటే గడువు ముగిస్తే భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయం చేజారుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు అదనపు సహాయం అందించే విషయమై ముఖ్యమంత్రితో చర్చించనున్నట్లు తెలిపారు. 500లోపు ఇళ్ల నిర్మాణాలు చేపట్టే మేస్త్రీల గ్రూపులకు ర్యాండమ్ తనిఖీలు చేసి చెల్లింపులు చేయనున్నట్లు వెల్లడించారు.

మైలవరం నియోజకవర్గంలో ఇళ్ల స్థలాల పరంగా చాలా ఇబ్బందులు ఉన్నాయని.. కొన్ని స్థలాలు నివాసయోగ్యంగా లేవని, అదే విధంగా అక్కడికి వెళ్లేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదని, మరికొన్ని నిర్మాణాలకు అనువుగా లేవని శాసనసభ్యులు తమ దృష్టికి తీసుకొచ్చారని.. ఈ విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ప్లింత్ పూర్తయ్యాక ఫిల్లింగ్ చేసేందుకు మట్టి కోసం ఇబ్బంది ఉన్నదృష్ట్యా ఫ్లైయాష్ ఫిల్లింగ్‌కు గృహ నిర్మాణ శాఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇది పటిష్టంగా కూడా ఉంటుందని వివరించారు. 2014-19 మధ్యకాలంలో పూర్తయిన ఇళ్లకు చెల్లింపుల విషయంలో ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయని.. ఈ సమస్యను పరిష్కరించి నిర్మాణం పూర్తయిన ఇళ్లకు చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం చాలా ఆనందం కలిగిస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** భారతమాత ముద్దుబిడ్డ, నవభారత నిర్మాత, భారతరత్న దివంగత కాంగ్రెస్ నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జయంతోత్సవాన్ని పురస్కరించుకుని అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షుల నరహరిశెట్టి శ్రీమన్నారాయణ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ అందె శ్రీరామమూర్తి ఆద్వర్యంలో వంతెన సెంటర్‌లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. 1944 ఆగష్టు 20 వ తేదిన జన్మించిన రాజీవ్ గాంధీ భారత ప్రధాన మంత్రి అయిన వారిలో అతి చిన్న వయస్కుడు అన్నారు. భారతదేశంలో సాంకేతిక విప్లవానికి పునా దులు వేసిన శ్యామ్‌పిట్రోడాతో కలిసి ఐటి రంగంలో విప్లవానికి



పునాదులు వేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అన్నారు. నూతన విద్యా విధానాన్ని 1986లో ప్రవేశపెట్టారని, ఓటు హక్కు వయోపరిమితి 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించారని, పార్టీ పిరాయింపు నిరోధక చట్టాన్ని తీసుకువచ్చిన ఘున్యులు రాజీవ్‌గాంధీ అన్నారు. రాజీవ్ గాంధీ తన తల్లి, తాత అనుసరించిన రాజనీతిని అనగా అలీనా విధానం, విదేశాంగ విధానం, ఆర్ధిక విధానం చేపట్టి పేద జనోద్ధారణకై అనేక కార్యక్రమాలు అమలు పరచిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని ఈయనకు మరణ అనంతరం అత్యున్నత పురస్కారం భారత రత్న అవార్డు బహుకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు ఆది రాంమోహన్‌రావు, ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, ముస్లిం మైనారిటీ నాయకులు గౌస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పెడన పట్టణంలో...



**పెడన, మేజర్ న్యూస్ :** స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 80వ జయంతిని సందర్భంగా పట్టణంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు తప్పించామని కాంగ్రెస్ నాయకులు లింగాల సుధాకర్ రావు తెలిపారు. ఈ మేరకు ఘనంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న హయాంలో ఆయన చేసిన సాంకేతికత పరిజ్ఞానం తోనే దేశం ఈ రోజున అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వి అప్పారావు,ఆకురాతి జనార్ధన రావు, యక్కల నాగేశ్వరరావు,కొల్లూరి నాగభూషణం,రాగి రమేష్, బొర్రా నాగేశ్వరావు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బ్రాహ్మణ సంక్షేమ దినోత్సవం



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : భారత దేశ చరిత్ర లో ఏ పార్టీ కూడా చేయని పని మొట్ట మొదటి సారిగా తెలుగుదేశం పార్టీ, నారా చంద్రబాబు నాయుడు గుర్తించి 2014వ సంవత్సరంలో బ్రాహ్మణులు ను గుర్తించి వారికి ప్రత్యేకం గా బ్రాహ్మణ కార్పొరేషన్ ను స్థాపించి తద్వారా 20/08/2014వ సంవత్సరంలో శాసనసభలో ప్రవేశ పెట్టి బడ్జెట్ లో కార్పొరేషన్ కు నిధులు కేటాయించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. అప్పటినుండి ప్రతి సంవత్సరం ఆగస్ట్ 20వ తేదీ ను బ్రాహ్మణ సంక్షేమ దినోత్సవంగా పరిగణించి ప్రతీ సంవత్సరం రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన వ్యవస్థాపక అధ్యక్షులు వేమూరి ఆనంద సూర్య అధ్యర్యంలో నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటములకు పాలాభిషేకం, చంద్రబాబు గోత్రనామాల తో దేవాలయాలలో ప్రత్యేక పూజలు, అర్చనలు, హోమం లు చేసి బ్రాహ్మణుల కృతజ్ఞతను తెలియ చేయటం జరుగుతోంది. అందులో భాగంగా మంగళవారం ఆర్‌బిఐస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మచిలీపట్నంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, చంద్రబాబు గోత్రనామాల తో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారన్నారు. బ్రాహ్మణులకు చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అన్నారు. బ్రాహ్మణ సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర విభజన జరిగిన తరుణంలో 2014 సంవత్సరంలో చంద్రబాబు మన రాష్ట్రంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిరుపేద బ్రాహ్మణులకు అండగా ఉంటే, గత వైసిపి ప్రభుత్వం ఆ బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యం చేసి బ్రాహ్మణుల ఉసురు పోసుకుంది అన్నారు. చంద్రబాబు 2014వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ కార్పొరేషన్ ను బ్రాహ్మణులు గుర్తించి అధికారం ఉన్నా లేకపోయిన ప్రతి సంవత్సరం బ్రాహ్మణ సంక్షేమ దినోత్సవం జరుపుకుని చంద్రబాబును గుర్తించడం అభినందనీయం అన్నారు. మరల బ్రాహ్మణ కార్పొరేషన్ కు మంత్రి రవీంద్ర సహకారంతో పూర్వవైభవం వచ్చేలా కృషి చేస్తామ అన్నారు. రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి కృష్ణా జిల్లా కన్వీనర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో మంత్రి కొల్లు రవీంద్ర, అప్పటి ఎంపీ కొనకళ్ళ నారాయణరావు ల సహాయ సహకారాలతో నిరుపేద బ్రాహ్మణులకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించామని, గత వైసీపీ ప్రభుత్వంలో పేర్ని నాని బ్రాహ్మణ సంక్షేమాన్ని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.

మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరిల సహకారంతో బ్రాహ్మణ కార్పొరేషన్ కు మరల పూర్వ వైభవం తీసుకువచ్చి నిరుపేద బ్రాహ్మణుల కు వివిధ రకాల సంక్షేమ పథకాలు అందిస్తూ అండగా ఉండటం జరుగుతుంది అన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి లు పట్టాభి స్మారక భవనాన్ని మచిలీపట్నంలో నిర్మించడానికి ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గొర్రెపాటి గోపీచంద్, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర అధ్యక్షుడు, వేమూరి రామకృష్ణారావు, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి కృష్ణా జిల్లా కన్వీనర్, పి. వి. ఫణి కుమార్, సోమయాజుల రఘు శర్మ, నాగ సాయి శర్మ, పిసుపాటి రామశర్మ, ఎల్. కుటుంబ శాస్త్రి, ఎన్విఎం కుమార శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## మౌనితకు న్యాయం జరగాలని కొవ్వొత్తుల ర్యాలీ




నందిగామ, ఆగస్టు 20, మేజర్ న్యూస్: జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి ఆధ్వర్యంలో జస్టిస్ ఫర్ మౌమిత అంటూ జనసేన పార్టీ కార్యాలయం నుండి గాంధీ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. గాంధీ సెంటర్‌లో జస్టిస్ ఫర్ మౌమిత అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈరోజు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించామని డాక్టర్ మౌమితను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి క్రూర మృగాలకు వెంటనే శిక్ష పడేలా చట్టాలు మార్చాలని ఇలాంటి కిరాతకులను చిత్రవధ చేసి శిక్షించాలని మాలాంటి ఆడవారికి సరైన రక్షణ కల్పించే విధంగా చట్టాలు తేవాలని ఆడపిల్లల వైపు కన్నెత్తి చూడాలంటేనే భయపడే విధంగా చట్టాలు తీసుకురావాలని ఎప్పుడైతే ఆడపిల్లలు అర్ధరాత్రి స్వతంత్రంగా తిరుగుతారో అప్పుడే నిజమైన స్వతంత్రం వచ్చినట్లు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళలు డాక్టర్ సాయి రూప జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడో రోజు కొనసాగుతున్న గాలింపు చర్యలు



కోడూరు మేజర్ న్యూస్ : ఆదివారం సముద్రంలో గల్లంతైన అబ్దుల్ ముస్రాఫ్ కోసం మూడో రోజు గాలింపు చర్యలు వేగవంతంగా నిర్వహిస్తున్నారు. స్థానిక పోలీసులు, మెరైన్ పోలీసులు ఈ గాలింపు చర్యలు పాల్గొంటున్నారు. మంగళవారం ముస్రఫ్ కోసం జరుగుతున్న గాలింపు చర్యలను తాసిల్దార్ శ్రీను నాయక్ పరిశీలించారు.

## మండల పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం




నందిగామ, ఆగస్టు 20, మేజర్ న్యూస్: వీరులపాడు మండలం పాస్టర్స్ ఫెలోషిప్ పెద్దాపురం గ్రామంలో దైవజనుడు దైవస్వరూపి చర్చి పాస్టర్ శ్యామ్ చర్చిలో నిర్వహించారు. ఈ సభలో దైవజనులు జయరాజ్ దేవుని వాక్యం ద్వారా బలపరిచారు. మండల పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ బివిఎస్ పాల్ మాట్లాడుతూ క్రైస్తవ సేవకులు ఐక్యంగా ఉండి ప్రతి సమస్యను ఎదుర్కోవాలని రానున్న దినాల్లో ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికిని మనం ఐక్యంగా ఉంటే ప్రతి సమస్యను పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. మండలం పాస్టర్స్ ఫెలోషిప్ సెక్రెటరీ మాట్లాడుతూ క్రైస్తవులు ఒకే ఆలోచన ఒకే మనసు కలిగి అనేక మందికి మన మేలు చేసే వారంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాస్టర్స్ అందరూ రాష్ట్ర, దేశ క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సమావేశంలో పాస్టర్ సీయోను కుమార్, సెక్రెటరీ సంసోను సామ్యెల్ రాజు, ట్రెజరరు స్వామి దాసు, ఇమ్మానియేల్ అడ్వైజర్ హిజ్కియా రాజు, అబ్రహాం,ఏసుదాసు తదితర పాస్టర్స్ పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి



అవనిగడ్డ మేజర్ న్యూస్ : శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ సిఐ కె ఈశ్వరరావుకు సూచించారు. చల్లపల్లి సర్కిల్ సిఐగా సోమవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె.ఈశ్వరరావు మంగళవారం అవనిగడ్డలోని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు. ఈ సందర్భంగా మండలి మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని నేరాల నియంత్రణకు కృషి చేయాలని ఫ్రెండ్లీ పోలీసింగ్ పద్ధతిలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని సిఐకు సూచించారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి



చల్లపల్లి మేజర్ న్యూస్ : భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి కార్యక్రమము చల్లపల్లిలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద చల్లపల్లి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంచాయతీ బోర్డు సభ్యులు మీర్ రిజ్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రిజ్వాన్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి కేంద్రం నుంచి పంచాయతీలకు నిధులను మళ్లించి గ్రామ అభివృద్ధికి కృషిచేసిన మహనీయుడు అని అలాగే యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించి దేశ అభివృద్ధికి యువతను భాగస్వామ్యం చేసి భారత దేశ అభివృద్ధికి బాటలు వేశారని ఈ రోజు ఐటీ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించి నేటి యువతకు మార్గదర్శం అయిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు జగ్గారపు బాబూరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండేటి భాస్కరరావు, మాజీ ఈఓఆర్డి దాసి సీతారామరాజు, బుద్ధిష్ట్ చోడవరపు ఆదినారాయణ, మైనారిటీ నాయకులు మహమ్మద్ అన్వార్, మాజీ లైన్స్ క్లబ్ అధ్యక్షులు మోపిదేవి వెంకటేశ్వరరావు, ఎస్సీ నాయకులు మాతంగి నరసింహారావు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి




మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమము కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం నగర కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ భారతదేశానికి శాస్త్ర సాంకేతిక వైజ్ఞానిక రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి అగ్రగామిగా నిలబెట్టిన ఘనత రాజీవ్ గాంధీ కె దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠమంచలి చంద్రశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ నూరుద్దీన్, సేవాదళ్ నాయకులు చిలికోటి ప్రసాద్ రెహమతున్నీసా తదితరులు పాల్గొన్నారు.

## నీతి నిజాయితీకి మరో పేరు మల్లికార్జున గుప్తా

### మచిలీపట్నం మార్కెటింగ్ యార్డ్ మాజీ చైర్మన్ మరకాని పరబ్రహ్మం



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నంలో 25 సంవత్సరాలు పాటు ఎలక్ట్రిక్ రంగంలో వ్యాపారం చేసిన మామిడి మల్లికార్జున గుప్తా నీతి నిజాయితీకి మరో పేరుగా నిలిచారని మచిలీపట్నం మార్కెటింగ్ యార్డ్ మాజీ చైర్మన్ మరకాని పరబ్రహ్మం అన్నారు. మల్లికార్జున గుప్తా ప్రథమ వర్ధంతి పరిష్కరించుకుని మచిలీపట్నం మెయిన్ రోడ్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరాన్ని న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పరబ్రహ్మం మాట్లాడుతూ కస్టమర్ల యొక్క నమ్మకాన్ని పెంపొందించే విధంగా తన వ్యాపారాన్ని కొనసాగించిన మల్లికార్జున గుప్తా ఇతర వ్యాపారస్తులకు ఆదర్శప్రాయం అని అన్నారు. విజయవాడ ధరలకే ఎలక్ట్రికల్ వస్తువులను మచిలీపట్నం ప్రజలకు అందించి వ్యాపారంలో తనదైన శైలిలో నిర్వహించిన మల్లికార్జున గుప్తా చిన్న వయసులో మరణించడం బాధాకరమని లంకిశెట్టి బాలాజీ అన్నారు. అర్బన్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ మచిలీపట్నం మార్కెట్లో గుప్త తనకంటూ ప్రత్యేకతను నిలుపుకున్నారని, గుప్తా పేరు మీద పేదలకు అన్నదానం నిర్వహించడం గొప్ప కార్యక్రమం అని అన్నారు. మామిడి మల్లికార్జున గుప్తా సోదరులు కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ మామిడి మురళీకృష్ణ మాట్లాడుతూ మల్లికార్జున గుప్తా తమ్ముడుగా జన్మించటం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. అన్న బాటలో వ్యాపారం కొనసాగిస్తూ ఉన్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వర్తకులు ఎలక్ట్రీషన్లు పాల్గొన్నారు. 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మృతురాలి నేత్రాలు దానం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నాగాయలంక తహసీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న శిష్టా సుధారాణి (56) అనారోగ్యం తో చనిపోగా నేత్రాలు ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి విజయవాడ వారికీ దానం ఇచ్చారు. భర్త వెంకట సుబ్రహ్మణ్యం, పిల్లలు సాయి షణ్ముఖ చంద్రశేఖరన్, సుశీల శృతి, కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా నేత్ర దానానికి ముందుకు వచ్చారు. ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నుంచి టెక్నీషియన్ మహేష్ నేత్రాలు సేకరించారు. సుదర్శి మానవతా సేవా సంస్థ ద్వారా ఇది 207వ నేత్ర దానము అని నిర్వాహకులు తెలిపారు. ఈనెల 25న ఉచిత కంటి వైద్య శిబిరంబీ నాగాయలంకలోని మారుతి విద్యానికేతన్ డిజిటల్ ఏసీ స్కూల్ ఆవరణలో ఈనెల 25న ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సుదర్శి మానవతా సేవా సంస్థ నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కీర్తిశేషులు మండవ దుర్గాభవాని జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు ఈ ఉచిత కంటి వైద్య శిబిరం శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని వారిచే నిర్వహించబడుతుందని, కంటి లోపల శుక్లములు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేయబడుతుందని నిర్వాహకులు తెలిపారు.మరిన్ని వివరాలకు 9490636466, 7093617778 నెంబర్ లకు ఫోన్ చేయాలని కోరారు.

## మాజీ పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెట్ల రామ్మోహనరావుకు ఘన నివాళులు



**పెడన, మేజర్ న్యూస్ :** దివంగత మాజీ సీనియర్ కౌన్సిల్ సభ్యుడు, మాజీ పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెట్ల రామ్మోహన్రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించామని మున్సిపల్ చైర్పర్సన్ భర్త కటకం ప్రసాద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం కౌన్సిల్ హాలులో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కటకం మాట్లాడుతూ మెట్ల రామ్మోహన్రావు హయాంలో అప్పటి రాజకీయాలు ఎంతో విలువలతో కూడినవుగా ఉండేవని ఆనాటి ప్రజా ప్రతినిధులు నిబద్ధతగలవారని వారిలో ఒకరు మెట్ల రామ్మోహనరావు అని తెలిపారు. ఆయన మనలను విడిచి వెళ్లి సుమారు 25 సంవత్సరాలు గడిచిపోవడం ఆశ్చర్యంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రావు తనయుడు కౌన్సిల్ సభ్యుడు మెట్ల గోపి ప్రసాద్ పలువురు నాయకులు ఉన్నారు.

## జిల్లా నోడల్ విద్యాశాఖ అధికారి పాఠశాలలు తనిఖీ



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు మండలంలోని పలు ప్రభుత్వపాఠశాలలను జిల్లా నోడల్ విద్యాధికారి హాజీబేగ్ ఆకస్మికంగా మంగళవారం తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో పి.ఎమ్. పోషణ, మనబడి-మన భవిష్యత్, కిచెన్ గార్డెన్, టాయిలెట్స్, ఆటవస్తువులు -ఆటస్థలం, లాంగ్వేజ్ క్లబ్-సైన్స్ క్లబ్, విద్యార్థుల ప్రగతి, నమోదు,హాజరు మొదలైన అంశాలను లోతుగా పరిశీలించారు. పాఠశాలల్లో రికార్డులు-రిజిస్టర్లను తనిఖీ చేసారు. గత సంవత్సరం, ఈ సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య గురించిప్రధానోపాధ్యాయులనుంచి సమాచారాన్ని తీసుకున్నారు. ఉల్లిపాలెం యుపి స్కూల్, స్వతంత్రపురం ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, యస్సీ బాలికల వసతి హాస్టల్ ను హాజీబేగ్ తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల విద్యాశాఖాధికారులు టివియం రామదాసు, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## ఘనంగా మురళీకృష్ణ దేవస్థాన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవములు

**గన్నవరం, ఆగస్టు 20, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గం, గన్నవరం మండలం, కేసరపల్లి గ్రామంలో... మురళీకృష్ణ దేవస్థాన భక్త బృందం వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏరాటుచేసిన మురళీకృష్ణ దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవములు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 6 గంటలకు "యాగశాల" ప్రవేశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# కేంద్ర భద్రతా చట్టాన్ని అమలు చేయాలి




**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కేంద్ర భద్రతా చట్టాన్ని అమలు చేయాలనీ సిపిఐ జిల్లా నాయకులు గుత్తికొండ రాము పేర్కొన్నారు. కోల్ కత్తా లో జూనియర్ డాక్టర్ పై జరిగిన పాశవిక అత్యాచారం ఘటనకు నిరసనగా సిపిఐ, ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం చల్లపల్లి లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కోల్ కత లో జూనియర్ డాక్టర్ పై కొంతమంది దారుణంగా హత్యాచారం చేసి హతమార్చిన సంఘటన జరిగితే ఇప్పటివరకు నిందితులపై చర్యలు తీసుకోక పోవడం దారుణమన్నారు. దేశం లో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వెలిబుచ్చారు. కేంద్ర భద్రతా చట్టాన్ని తీసుకువచ్చి మహిళలకు రక్షణ కల్పిస్తానని చెబుతున్న నరేంద్ర మోడీ ఈ ఘటనపై ఇప్పటి వరకు ఏవిధమైన చర్యలు తీసుకోక పోవడం సిగ్గు చేతన్నారు. ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లు పెద్ది రత్న కుమారి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా మహిళలకు స్వేచ్ఛ, స్వాతం త్ర్యాలు అందని ద్రాక్షగానే ఉన్నాయని పేర్కొన్నారు. అర్ధరాత్రి ఆడది ఒంటరిగా తిరిగిన నాడే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు అని మహాత్మాగాంధీ చెప్పిన విషయం నేటికీ సాకారం కాలేదన్నారు. మహిళలకు రక్షణకల్పించే విషయంలో వ్యవస్థలో ఉన్న లోపాలను పాలకులు సరిదిద్దటం లేదని విమర్శించారు. ఉన్నావ్, బిల్కిస్ భాను వంటి అనేక సంఘటనలు జరిగినా ప్రభుత్వం తీసుకున్న చర్యలు శూన్యమని విమర్శించారు. విద్యార్థినిలు, మహిళలకు ఇంటా, బయట, పని ప్రదేశాల్లో రక్షణ కరువైయిందని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్యం జరిగే ప్రదేశంలో మహిళలకు రక్షణ కల్పిస్తూ 2022లో తీసుకువచ్చిన బిల్లు అమలులోకి రాలేదన్నారు. కేంద్ర రక్షణ చట్టాన్ని వైద్య విద్యార్థుల కోసం అమలు చేస్తామని ఎందుకు హామీ ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు.. కోల్కతాలో జరిగిన హత్యాచారం వంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణం కేంద్ర రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మీర్ రిజ్వాన్ మాట్లాడుతూ ఈ హత్యాచార కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వేగంగా విచారణ చేసి కామాంధులను కఠినంగా శిక్షించాలని, వైద్య విద్యార్థులకు కేంద్ర రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆడపిల్లలపై అఘాత్యాలకు పాల్పడితే మరణ శిక్ష విధించేలా బలమైన చట్టాలను తీసుకురావాలని కోరారు. ఈ ఘటనపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. సంఘటన జరిగి పది రోజులు దాటినా నిజమైన నిందితులను గుర్తించక పోవడం పలు అనుమానాలకు దారి తీస్తుందన్నారు. నిజమైన నిందితులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే కఠినమైన చట్టాలను తీసుకురావాలన్నారు.



## నూతన దంపతులకు మండలి ఆశీస్సులు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రముఖ న్యాయవాది మాదివాడ వెంకట కృష్ణారావు మాజీ జడ్.పి.టి.సి లక్ష్మీ తులసీ దేవి దంపతుల కుమారుడు సాయి తేజ అఖిల్, రేణుక శ్రీ సాయిల వివాహ మహోత్సవం సందర్భంగా మంగళవారం ఎ.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్- విజయలక్ష్మీ దంపతులు, నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్- సాయి సుప్రియ దంపతులు ముఖ్య అతిథులుగా విచ్చేసి నూతన వధువరులను ఆశీర్వదించారు.

## స్కూల్‌కి వెళ్లడం కష్టంగా ఉంది



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మా గ్రామం నుండి స్కూల్‌కి వెళ్ళాలంటే వెళ్ళలేక పోతున్నాం. మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామంలోని విద్యార్థులు అవనిగడ్డ, చల్లపల్లి పలు ప్రాంతాల్లో విద్యను అభ్యసించే విద్యార్థులు స్కూల్స్, కాలేజీలకు రాలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వారం వచ్చిన వరదలకు కృష్ణానదిలోని రోడ్డు కోతకు గురైన సంఘటన విదితమే. కృష్ణానదిలో వరద తగ్గిన అనంతరం కొద్ది రోజులు పడవ నడిపిన పడవ కార్మికునికి రెవెన్యూ వారు ఎటువంటి జీతభత్యములు ఇవ్వనందున గత రెండు రోజుల నుండి పడవ వెయ్యకపోవడంతో కృష్ణానదిలోని నీరు 5 అడుగుల పైబడి ప్రవహిస్తూ ఉండటంతో నీటిలో దిగాలంటే విద్యార్థులు భయపడుతూ వెనుకకి తిరిగి వెళ్తున్నారు. గత రెండు మూడు రోజులుగా నది వద్ద నుండి తిరిగి వెళుతున్న విద్యార్థులు అత్యవసరాల మేరకు అవనిగడ్డ వచ్చే వృద్ధులు, మహిళలు, భవన నిర్మాణ కార్మికులు కూడా ఇదే సమస్యకు గురౌతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లుగా ఆవేదన చెందుతున్నారు. సదరు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి పడవ నిర్వాహకుడికి తగిన జీతభత్యాలు చెల్లించి ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కనీసం కాలిబాటకైనా సదుపాయం ఏర్పాటు చేయాలని విద్యార్థులు వాపోతున్నారు.

## కోడూరులో ఇద్దరు ఉపాధ్యాయులు సస్పెండ్..!




**కోడూరు, మేజర్ న్యూస్ :** మండలంలో ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసినట్లు కోడూరు మండల ఎంఈఓ టివిఎం రామదాసు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి ఎంపి యుపి పాఠశాలల్లో చదువు విద్యార్థుల తల్లిదండ్రులు 1098 కి కాల్ చేసి చేసిన ఫిర్యాదు మేరకు చైల్డ్ లైన్, ఐసిడిఎస్ అధికారులు పిల్లల్ని విచారించి డి ఈ ఓ కే నివేదిక సమర్పించారు. నివేదిక ఆధారంగా పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు వి రామాంజనేయులు, టీ నాగరాజు లను డీఈవో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈఓ తెలిపారు.

## లెప్రా సొసైటీ లోని అనాధ పిల్లలకు డ్రై ఫ్రూట్స్ పంపిణీ

**జగ్గయ్యపేట ఆగస్టు 20 మేజర్ న్యూస్ :** పద్మ విభూషన్ డా. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలులో సందర్భంగా చిరంజీవి యువత జగ్గయ్యపేట నియోజకవర్గ అధ్యక్షులు వల్లపునేని గోవింద్ అధ్వర్యంలో 21.08.2024 బుధవారం కోదాడ రోడ్ లో గల స్థానిక ఏ ఎస్ ఆర్ కాంప్లెక్స్ లో శ్రేయస్సు ప్రాజెక్ట్ వారి లెప్రా సొసైటీ లోని అనాధ పిల్లలకు డ్రై ఫ్రూట్స్ పంపిణీ, అన్నదాన కార్యక్రమం జరుగును. అదే విధంగా ది. 22.08.2024 గురువారం చిరంజీవి జన్మదినం సందర్భంగా పట్టణంలో గల స్థానిక కోదాడ రోడ్ లో గల జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమాలకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చిరంజీవి అభిమానులు, మెగా అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు ప్రతి ఒక్కరు పాల్గోని విజయవంతం చేయగలరని అన్నారు.

## బహిరంగ వేలం



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఆదేశాల మేరకు ఏఆర్ అడిషనల్ ఎస్పీ (ఇంచార్జ్ అడ్మిన్) అధ్వర్యంలో పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఉదయం పోలీసు వాహనముల మరమ్మ త్తుల అనంతరం, వాహనాల నుండి తీసివేయబడిన విడిభాగములకు సంబం ధించి బహిరంగ వేలం నిర్వహించగా పట్టణానికి చెందిన బిడ్డర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు. మొత్తం 3 లాట్లుగా వేలం పాటను ఆర్ఐ (ఎంటిఓ) రవికిరణ్ నిర్వహించగా, 3 లాట్లను పట్టణానికి చెందిన యం.డి. సర్దార్ అనే వ్యక్తి 31,600/- లకు స్వాధీనం చేసుకున్నారు. ఈ వేలం పాట కార్యక్రమంలో బందరు డిఎస్పీ అబ్దుల్ సుభాన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రంగనాథ్, ఆర్ఐ వెల్ఫేర్ బి. రాఘవయ్య, యంటి మెకానిక్ బి.ఎన్. ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రూ సెల్లోసిస్ వ్యాధి నియంత్రణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలి




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బ్రూ సెల్లోసిస్ వ్యాధి నియంత్రణ టీకాల కార్యక్రమాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ సూచించారు. మండలి బుద్ధప్రసాద్ తన కార్యాలయంలో మంగళవారం పశుసంవర్ధన శాఖ అవనిగడ్డ సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బొండు సాంబశివరావు ఆద్వర్యంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా బ్రూ సెల్లోసిస్ వ్యాధి నియంత్రణ టీకాల కార్యక్ర మాన్ని మండలి ప్రారంభించి టీకాల ఆవశ్యకత ప్రచార పోస్టర్‌లను నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్‌లు ఆవిష్కరించి మాట్లాడారు. చికిత్స లేని బ్రూ సెల్లోసిస్ వ్యాధి నియంత్రణకు పశు పోషకులు తప్పనిసరిగా తమ జీవాలకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 18 వరకు నెల రోజుల పాటు పశుసంవర్ధక శాఖ ఆద్వర్యంలో నిర్వహించే ఈ టీకాల కార్యక్రమాన్ని తప్పనిసరిగా పశు పోషకులు వినియోగించుకుని తమ జీవాలకు వాక్సిన్‌లు వేయించుకోవాలని తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బొండు సాంబ శివరావు మాట్లాడుతూ 4-8 నెలల వయస్సు పెయ్య దూడలకు ఈ టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. జ్వరము, బలహీనత, మాయ వెయ్యకపోవడం, గర్భస్రావాలు ఈ వ్యాధి లక్షణాలు అన్నారు. చికిత్స లేని వ్యాధి నియంత్రణ కోసం ప్రభుత్వ జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని పశు వైద్యాధికారులు డాక్టర్లు మౌనిక, షఫీ, సుధారాణి, ప్రియాంకలు పాల్గొన్నారు.

# భారత్ బంద్‌ను విజయవంతం చేయండి

**కోడూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ డెమొక్రటిక్ నియోజకవర్గ ఇన్చార్జ్ వారికి విశంశెట్టి శివ నాగరాజు వారికి కోడూరు మాల మహానాడు దళిత సంఘాల నేతల ఆధ్వర్యంలో రేపటి బందుకు సహకరించవలసిందిగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆగస్టు 1వ తేదీ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పును నిరసిస్తూ జాతీయ రాజకీయ పార్టీలు దళిత ప్రజా సంఘాల వారు ఇచ్చిన భారత బంధు పిలుపుని అందుకుని ఈ నెల 21వ తేదీ అనగా రేపు బుధవారం కోడూరు మండలంలో విద్యాసంస్థలు స్వచ్ఛందంగా భారత్ బంద్ ను పాటించవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నేత దావ గోవర్ధన్ మాట్లాడుతూ అన్నగారిని వర్గాల ఐక్యతను దెబ్బతీసే చట్టాన్ని వ్యతిరేకిస్తున్నామని సుప్రీంకోర్టు ఈ విషయంలో కొనసామీక్ష చేసి వారి తీర్పును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా కోడూరు మండల వాణిజ్య వర్తక వ్యాపారులు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు విద్యా



సంస్థలు ఆర్టీసీ, ఆటో, యూనియన్ల వారు స్వచ్ఛందంగా రేపు జరిగే భారత్ బందును పాటించి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్, బత్తుల రాజు, ఎస్సీ సెల్ నేత వెన్న ప్రసాద్, బత్తుల రాజకుమార్, పరసా బత్తిన అరవింద్, బొంతు నవభరత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ర్యాలీతో ప్రజలకు అవగాహన



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు, ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా జ్వరాలు కలగకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా మంగళవారం ఉదయం కృష్ణలంకలో ఉర్దూ స్కూల్ విద్యార్థులు, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటిలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత మీద ప్రజలకు అవగాహన కల్పించి ప్రజల్లో చైతన్యం నెలకొల్పారు. దోమల వల్ల కలిగే డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పాటించవలసిన పరిశుభ్రత తదితర అంశాల పైన అవగాహన కల్పించారు. విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ నగర పరిధిలో యాంటీ లార్వే ఆపరేషన్స్ ద్వారా దోమల నివారణను చేస్తున్నారని, ఒకవైపు డ్రైనలలో డిసిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేస్తూనే, యాంటీ లార్వే ఆపరేషన్స్, కాలువల్లో పూడికలు తీయుట, మురుగు ప్రవాహిక ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా యం. ఎల్ ఆయిల్ స్ప్రే లాంటివి చేయడం ద్వారా దోమలను నియంత్రిస్తూ, ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తూ వారి పరిసరాల్లో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేసుకుంటూ ఆరోగ్యమైన జీవనాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ జోనల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ, కార్పొరేషన్ సిబ్బంది, ఉర్దూ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జక్కంపూడి గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ పరిశీలన

## కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా జక్కంపూడిలోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్, అజిత్ నగర్ లోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా జక్కంపూడి లో ఉన్న గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ పరిశీలించి అక్కడున్న వ్యర్థాలను లెవెల్ చేసి పునరుద్ధరణ చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యర్థాల నిర్వహణను పర్యవేక్షించేందుకు సీసీ కెమెరాలు అమర్చి నిరంతరం వ్యర్థ నిర్వహణ పర్యవేక్షిస్తుండాలని, అనధికారంగా వ్యర్థాలను వేయకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అజిత్ సింగ్ నగర్ లో ఉన్న ఎక్సెల్ ప్లాంట్, గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ లో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అజిత్ సింగ్ నగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లో వస్తున్న వ్యర్థాలను పరిశీలించారు. వ్యర్థాలు వేరు చేసేలా సానిటరీ ఇన్స్పెక్టర్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతో పాటు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) కె.వి సత్యవతి, చీఫ్ మెడికల్



ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ పి. రత్నావళి, యస్.ఈ (ప్రాజెక్ట్స్) రామ్మోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




## మానవహారం కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కోనేరు సెంటర్లో మానవహారం కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన తెలిపిన జనసేన పార్టీ వీర మహిళలు, జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ, జనసేన పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ కలకత్తాలో డాక్టర్ విద్యను అభ్యసిస్తున్నటువంటి మౌమితడెబ్నాద్ కుటుంబ సభ్యులకు న్యాయం జరగాలని ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంఘటనలో వాస్తవాలను వెలుగులోకి తేవాలని బండి రామకృష్ణ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీసు వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం కోల్పోక ముందే జరిగిన ఘటనకు కారణమైన బాధితులను చట్టం ముందు నిలబెట్టాలని ఇటువంటి మానవ మృగాలకు ఉరిశిక్ష సరైన శిక్ష అని చెప్పి తెలిపారు.

## ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ



**నందిగామ, ఆగస్టు 20, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ, కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రం మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి అభివృద్ధికి సహకరిస్తుందని బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ ప్రకటనలో తెలిపారు. అమరావతి రాజధానికి స్పెషల్ ఇన్వెస్ట్మెంట్ కింద 1500 కోట్ల రూపాయలని విడుదల చేయటం ఆనందదాయకమని తద్వారా రాజధాని తిరిగి పనులు ప్రారంభించడానికి దోహదం జరుగుతుందని రాజధాని లేని ఆంధ్ర రాష్ట్రానికి పూర్తిస్థాయిలో అమరావతి రాజధాని ఏర్పడేటువంటి అవకాశాలు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వంతో సయోధ్యగా చర్చలు జరుపుతూ ఆంధ్ర అభివృద్ధికి తనకు కావాల్సిన నిధులు తెచ్చుకోవటం విషయంలో చక్కని చొరవ చూపించటం అభినందించాల్సిన విషయం అని తెలిపారు.నిధులు విడుదల చేసినందుకు ప్రధాని మోడీకి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కి, చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరం



**నందిగామ, ఆగస్టు 15, మేజర్ న్యూస్ :** భావితరాలకు స్ఫూర్తి నింపటానికి విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమని డా. స్వర్ణలత పేర్కొన్నారు. మంగళవారం నందిగామ రైతు పేట నారాయణ స్కూల్‌లో విద్యార్థులకు క్యాబినెట్ ఇన్వెస్టిఫూర్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డా. స్వర్ణలత పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమని తెలిపారు. విజయం సాధించడానికి అవసరమైన మెళుకువలు వివరించి చైతన్య పరిచారు. నాయకత్వ లక్షణాలు పెంపోదించుకుని సంఘంలో పేరు ప్రతిష్ఠలు పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎజీఎం హరీష్, ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఆర్ ఐ పవన్, కోఆర్డినేటర్స్ శివరామకృష్ణ, రోజా రాణి, హెప్సీబా, అకడమిక్ డీన్ పార్థు,వైస్ ప్రిన్సిపాల్ మీ రాకుమారి, హరిక తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రాజేంద్రప్రసాద్ మృతి



**మొవ్వ (ఆగస్టు 20) మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బార్లపూడి గ్రామం మాజీ సర్పంచ్ కోనేరు రాజేంద్రప్రసాద్ (86) మృతి చెందారు. రాజేంద్రప్రసాద్ సమీప బంధువు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మండవ కిరణ్మయి మంగళవారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. గ్రామాభివృద్ధికి రాజేంద్రప్రసాద్ చేసిన సేవలు అనిర్వచనీయమని జస్టిస్ కిరణ్మయి కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి తన ప్రకాడ సంతాపాన్ని తెలుపుతూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాజేంద్రప్రసాద్ సిలికానాంధ్ర వైద్యశాల సభ్యులుగా రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులుగా సేవలందించారు.

# తనను తాను జయించడమే పెద్ద విజయం





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తనను తాను జయించడమే అన్నింటికన్న పెద్ద విజయం అని అది ధ్యానంతోనే సాధ్యం అని సహజ యోగా ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రి కళాశాల, జూనియర్ కళాశాలలో మంగళవారం మచిలీపట్నంకు చెందిన సహజ యోగా ట్రస్ట్ సభ్యులు యోగాపై అవగాహన కల్గించారు. డిగ్రి కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రాజనాల అంకారావు అధ్యక్షతన కళాశాల పూర్వ విద్యార్థుల కమిటి విభాగ అధిపతి డాక్టర్ ఎ వీరకుమారి ఆద్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో కళాశాల పూర్వ విద్యార్థి జయలక్ష్మి సహాయ సహకారాలతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రి కళాశాల విద్యార్థులు 400 మందికి పైగా అవగాహన కల్పించారు. నేటి పోటీ ప్రపంచంలో విభిన్న ఆహారపు అలవాట్లతో ఒత్తిడితో కూడిన పని విధానాలతో సంఘర్షణకు గురౌతున్న అధ్యాపక విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరమని మూలాధార చక్రం నుండి బ్రహ్మరథం వరకు ఆధార చక్రాల గురించి వివరించారు. సహజ యోగా ట్రస్ట్ సభ్యులు రాంమోహన్‌రావు, దుర్గ, జయలక్ష్మి, ప్రసన్న, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల అధ్యాపక బృందం, జూనియర్ కళాశాల అధ్యాపక బృందం, జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఎ.శ్రీనివాసరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని చిన్నిని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నేతలు

**నందిగామ, ఆగస్టు 20, మేజర్ న్యూస్:** విజయవాడలోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ కేసినేని శివనాథ్ ( చిన్ని) ని కంచికచర్ల తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ సంఘ అధ్యక్షులుగా ఎంపీ కేశినేని చిన్ని ఏకగ్రీవ ఎన్నికైన సందర్భంగా కోగంటి బాబు సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావుతో పాటు పలువురు వార్డు సభ్యులు నాయకులుఅభినందనలు తెలియజేశారు. కంచికచర్ల పట్టణంలో సమస్యల పై ఎంపీ ఆరా తీశారు. పట్టణంలో ప్రధానంగా త్రాగు నీటి సమస్యతోపాటు జుజ్జూరు రోడ్డు,గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు అధ్వానంగా మారాయని పట్టణంలోని పలు సమస్యలను ఎంపీకి వివరించారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్క సమస్య తీర్చి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటిబాబు సర్పంచ్ వేల్పుల సునీత, శ్రీనివాసరావు వార్డు సభ్యులు దాసరి పుణ్యవతి, శేషం సుధారాణి, షేక్ కరిమా, కావాటి ఉషారాణి,ఉప్పు స్వామి గొర్రెపాటి సతీష్, ఓర్సు నరసింహారావు, గూడవల్లి గణేష్, తో పాటు పార్టీ నాయకులు గుర్రం రామకృష్ణ తాడపనేని లక్ష్మణరావు నన్నపనేని నరసింహారావు, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకటరావు మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు పంచాయతీ వార్డు సభ్యులు గుత్త ఓంకార్, వేమా కిషోర్



పుల్లగూర బాబు గుత్త రంగారావు కోగంటి నాని వాసు బర్రె మండల ఎస్టి సెల్ అధ్యక్షులు బాణావత్ సైదులు షేక్ జానీ శేషం కనకరత్నం నకరికంటి ఏసోబు దాసరి రాజా గ్రంధి వెంకటేశ్వరరావు శేషం మధు, చాప మోహన్, వనపర్తి వెంకటేశ్వరరావు నియోజకవర్గ ఐటీడీపీ నాయకులు భాగవతుల ప్రదీఫ్ కోపూరు ఫణి, ఓర్సు రాజేష్, వల్లెపు శ్రీనివాసరావు,కావాటి రాంబాబు, తాడపనేని దుర్గప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం



### దీపక్ నెక్స్ జెన్ మేనేజింగ్ డైరెక్టర్ అడుసుమిల్లి సుబ్రమణ్యం

**హనుమాన్ జంక్షన్, ఆగస్ట్ 20, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ అనేది మానవ జీవితంలో ముడిపడిందని దానిని దూరం పెట్టాలని భావించటం కష్టంతో కూడుకున్న పని అని అటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు అభినందనీయులని ప్రముఖ పారిశ్రామిక వేత్త, బొమ్ములూరు దీపక్ నెక్స్ జెన్ మేనేజింగ్ డైరెక్టర్ అడుసుమిల్లి సుబ్రమణ్యేశ్వరారావు అన్నారు. మంగళవారం ఉదయం హనుమాన్ జంక్షన్ లోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మానవత చేసున్న కృషికి ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ లేని సమాజం మనం చూడగలమో లేమో అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సిమ్లా లో ప్లాస్టిక్ అనేది ఉండదని తెలిపారు. ప్రభుత్వం కటిన నిబంధనలు పెట్టి నిషేధించినా ప్రజల్లో మార్పు రావాలన్నారు. భావితరాలకు మనం ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలని అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. నెక్స్ జెన్ డైరెక్టర్, కైకలూరు మానవత అధ్యక్షులు కొండ్రెడ్డి సత్యన్నారాయణ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మానవత మన ఇళ్ళల్లో జరిగే కార్యక్రమాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో భోజనం ప్లేట్స్, టిఫిన్ ప్లేట్స్, మంచినీటి గ్లాసులు ఉచితంగా అందించి సహకరించటం గొప్పవిషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మానవత ప్రెసిడెంట్ గూడపాటి జయరామ చంద్రరావు, సెక్రెటరీ పాబోలు గణేష్ బాబు, జే. వి. వి. సత్యన్నారాయణ, అడుసుమిల్లి నిర్మల, మేడికొండ పద్మజ, వేగిరెడ్డి సూర్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్, లయన్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు, నారగాని కొండలరావు, కొట్నాని రామచంద్రరావు, వడ్డి రాజేశ్వరరావు, పి వి చలం, సుబ్బారావు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.





## స్పందించిన ఎమ్మెల్యే మండలి

### పాత ఎడ్లంక గ్రామానికి తాత్కాలిక రహదారి ఏర్పాటు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఇటీవల కృష్ణా నదికి వరదలు రావడంతో నదీ గర్భంలోని పాత ఎడ్లంక రహదారి కొట్టుకుపోవడంతో తాత్కాలిక రహదారి ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం ఎంఎల్ఏ మండలి బుద్ధ ప్రసాద్ దృష్టికి తీసుకు రాగా వెంటనే స్పందించిన ఎంఎల్ఏ తాత్కాలిక రహదారి ఏర్పాటుకు ఆదేశించారు.మంగళవారం సాయంత్రం రహదారి ఏర్పాట్లను ప్రారంభించగా గ్రామ సర్పంచ్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, పాలెపు వెంకటేశ్వరరావు, నలిగిలి బాబురావు, కొల్లూరి వాసు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఒకవైపు గ్రామస్తుల కోసం తాత్కాలిక రహదారి ఏర్పాటు చేస్తుంటే మరోవైపు అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఎడ్లబండ్లు ద్వారా ఇసుకను అక్రమంగా త్రవ్వుకుపోవడం విశేషం.

## లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో.. చట్టాలపై అవగాహనా సదస్సు



**జగ్గయ్యపేట ఆగష్టు 20 మేజర్ న్యూస్ :** పట్టణంలో జగ్గయ్యపేట మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు లిటిల్ ఏంజల్ స్కూల్‌లో విద్యార్థినీ విద్యార్థులకు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పర్సనల్ జూనియర్ సివిల్ జడ్జి యం.శోభారాణి హాజరై విద్యార్థులకు గుడ్ టచ్, బాడ్ టచ్ అంటే ఏమిటో అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని సమయముని వృధా చేయకుండా చదువుకోవాలని చదువుతోపాటు ఆటలు, కల్చరల్ ఈవెంట్స్ లో రాణించాలని బాలికలు కూడా కరాటే నేర్చుకోవాలని విద్యార్థులను మోటివేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు, కోశాధికారి మెట్టెల ఆంజనేయులు, ఏజిపిటిఎల్ నరసింహారావు, స్కూల్ ప్రిన్సిపాల్, న్యాయవాదులు దాసరి నాగేశ్వరరావు, రాజు, ప్రతాప రెడ్డి, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999